# బీఆర్ఎస్ సారథులు

- నియోజకవర్గాలకు ఇన్‌చార్జిల నియామకం
- మొదటి విడత జాబితాను ప్రకటించిన పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- ములుగుకు ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, భూపాలపల్లికి ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య

వరంగల్, అక్టోబర్ 12 (నమస్తే తెలంగాణ ప్రతినిధి) : అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా బీఆర్ఎస్ పలు నియోజకవర్గాలకు ఇన్‌చార్జిలను నియమించింది. తొలి విడతతో జనగామ, వరంగల్ తూర్పు, మహబూబాబాద్, నర్సంపేట, భూపాలపల్లి, ములుగు నియోజకవర్గాలకు ఇన్‌చార్జిలు నియమితులయ్యారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈ మేరకు గురువారం ప్రకటించారు. జనగామకు మంత్రి టీ హరీశ్‌రావు, రైతు బంధు సమితి చైర్మన్ టీ రాజయ్య, బోడకుంటి వెంకటేశ్వర్లు, మహబూబాబాద్‌కు మంత్రి సత్యవతి రాథోడ్, ములుగుకు ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, భూపాలపల్లికి ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, వరంగల్ తూర్పు సెగ్మెంట్‌కు ఎమ్మెల్సీ బండా ప్రకాశ్, నర్సంపేటకు రాష్ట్ర నీటివనరుల సంస్థ చైర్మన్ వీ ప్రకాశ్, ఇల్లందుకు ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, భద్రాచలం ఎమ్మెల్సీ తాతా మధు, మంథనికి ఈత శంకర్‌రెడ్డిని నియమించారు. ఎన్నికల ఫలితాలు వెలువడే వరకు ఆయా నియోజకవర్గాల సంపూర్ణ బాధ్యతను వీరు తీసుకోవాలని కేటీఆర్ సూచించారు. పార్టీ శ్రేణులందరినీ సమన్వయం చేసుకొని ప్రచార బాధ్యతలను నిర్వహించాల్సి ఉంటుందన్నారు.

## మహిళ గొంతుకోసిన ఘటనలో ఒకరికి ఐదేళ్ల జైలు

గోవిందరావుపేట, అక్టోబర్12 : మంత్రాలు వస్తాయనే నెపంతో ఓ మహిళ గొంతు కోసిన ఘటనలో నిందితుడు బానోత్ మొగిలికి ఐదేళ్ల సాధారణ జైలు శిక్ష విధిస్తూ గురువారం ములుగు సీనియర్ సివిల్ జడ్జి టీ మాధవి తీర్పు ఇచ్చినట్లు పస్రా ఎస్సై షేక్ మస్తాన్ తెలిపారు. గోవిందరావుపేట మండలం మచ్చాపురం గ్రామానికి చెందిన వదనాల సరోజన మంత్రాలు చేస్తూ తన చెల్లెను బాధిస్తుందనే నెపంతో 2019 జూన్ 26న సరోజన ఇంట్లో నిద్రిస్తుండగా మొగిలి ఆమె గొంతు కోశాడని తెలిపారు. దీంతో ఆమె వెంటనే కేకలు వేయడంతో మొగిలి అక్కడి నుంచి పారిపోయాడు. కాగా, బాధితురాలి తల్లి సులోచన ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్సై మహేందర్‌కుమార్ కేసు నమోదు చేశారని అన్నారు. గురువారం పబ్లిక్ ప్రాసిక్యూటర్ సత్యనారాయణ వాదోపవాదాలు విన్న అనంతరం జడ్జి మాధవి నిందితుడికి ఐదేళ్ల సాధారణ జైలు శిక్ష విధించారని ఎస్సై తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
I, KASANABOINA VENKATESHWARLU S/o Parvathalu (New Name) previously called KASANABOINA VENKANNA S/o Parvathalu (Old Name) and Residing at # 3-114/7, Beerappa Nagar, Thorrur, Mdl: Thorrur, Dist. Mahabubabad, T.S., India and solemnly declare.

VEHICLES FOR SALE
★AP24TA 6895 2011 EICHER 11.10 FBT Auction Date: 14-10-2023, Place: Shriram Auto Mall, India Ltd., Warangal. Cont: SHRIRAM FINANCE LIMITED, H.No. 15-1-237, 2nd Floor, Opp: LB College, Mulugu Road. Cell: 9849981545.
NTW-00

WANTED
★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లల్లో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-320501

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
9182777213
WARANAGAL
9182777556
9182777557
9182777558
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

# యువతే కీలకం

### మొత్తం ఓటర్లలో సగ భాగం వారే..

- 18 నుంచి 39 ఏండ్ల వారిదే హవా
- భూపాలపల్లి నియోజకవర్గంలో 1,26,887 మంది
- కొత్తగా జాబితాలో 7,809 మందికి చోటు
- ఓటరు నమోదుకు మరో అవకాశం
- ఈ నెల 31లోగా ఫాం-6లో దరఖాస్తు చేసుకోవాలి
- ఈ ఎన్నికల్లోనే ఓటియొచ్చు



జయశంకర్ భూపాలపల్లి, అక్టోబర్ 12 (నమస్తే తెలంగాణ) : ఈ సార్వత్రిక ఎన్నికల్లో యువత ఓట్లే కీలకం కానున్నాయి. భూపాలపల్లి నియోజకవర్గంలో మొత్తం ఓటర్లలో సగభాగం వారే ఉన్నారు. ఏడు మండలాల్లో మొత్తం 2,68,028 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో 18 నుంచి 39 సంవత్సరాల యువకులు 1,26,887 మంది ఉన్నారు. ఇదిలా ఉండగా మొన్నటి వరకు ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించగా 7,809 మందికి కొత్త ఓటు హక్కు లభించింది. కాగా, ఈ నెల 4న తుది ఓటరు జాబితా విడుదల చేయగా ఇంకా చాలా మంది ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోలేదు. దీంతో వారికి ఈ నెల 31వరకు ఫాం-6లో దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని కల్పించారు. వీరికి ఈ ఎన్నికల్లో ఓటు వేసే అవకాశం కల్పించనున్నారు.

### యువత తీర్పు కీలకం

భూపాలపల్లి నియోజకవర్గంలో 18 ఏళ్ల నుంచి 39 సంవత్సరాల యువకులు 50శాతం ఉన్నారు. మొత్తం 2,68,028 మంది ఓటర్లు ఉండగా ఇందులో పురుషులు 1,33,461, మహిళలు 1,34,562, ఇతరులు ఐదుగురు ఉన్నారు. కాగా, 19 ఏళ్ల నుంచి 39 ఏళ్ల వయస్సు గల 1,26,887 మంది యువత ఉండగా వీరిలో అబ్బాయిలు 66,314, యువతులు 60,569 మంది ఉన్నారు. 50శాతంకు పైగా ఉన్న యువ ఓటర్లు గెలుపోటములను ప్రభావితం చేసేంతలా ఈసారి సార్వత్రిక ఎన్నికల్లో కీలకం కానున్నారు. 40 నుంచి 49ఏళ్ల వారు 56,502మంది, 50 నుంచి 59ఏళ్ల వారు 41,805మంది, 60 నుంచి 69ఏళ్ల వారు 25,436మంది, 70 నుంచి 79ఏళ్ల వారు 12,752 మంది, 80 నుంచి 89ఏళ్ల వారు 3,845, 90నుంచి 99ఏళ్ల వారు 760మంది, 100 నుంచి 109 ఏళ్ల వారు 41 మంది ఓటర్లు ఉన్నారు. కొత్తగా ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించడంలో భాగంగా ఈ ఏడాది ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహించగా 7,809 మంది కొత్త ఓటర్లు నమోదయ్యారు.

### ఓటు హక్కుకు మరో అవకాశం

ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం ఈ నెల4న జిల్లా యంత్రాంగం తుది ఓటరు జాబితా విడుదల చేసింది. ఇప్పటికీ కొందరు ఓటరు నమోదు చేసుకోలేకపోయారు. అలాంటి వారి కోసం ఈ నెల 31వరకు గడువు విధించింది. ఈ ఎన్నికల్లోనే ఓటు వేసే అవకాశం కల్పించనున్నారు. ఈ నెల 4న విడుదల చేసిన ఓటరు జాబితా ప్రకారం మహిళా ఓటర్లు అధికంగా ఉన్నారు. కొత్త ఓటరు నమోదు కార్యక్రమంతో ఇంకా కొత్త ఓటర్ల సంఖ్య పెరిగే అవకాశాలున్నాయి. కొత్తగా ఓటరు నమోదు చేసుకునే వారి కోసం మరో అవకాశం కల్పించగా ఫాం-6 ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని అధికారులు కోరుతున్నారు. ఓటు నమోదు, పేరు ఉందో లేదో తెలుసుకునేందుకు ఆన్‌లైన్ విధానంలో ఫోన్‌లో సైతం సేవలను అందుబాటులోకి తీసుకవచ్చారు. నేషనల్ ఓటర్స్ సర్వీసు పోర్టల్, మొబైల్ అనుసంధానంగా ఓటరు హెల్ప్‌లైన్ యాప్, voters.eci.gov.in, సీఈవో తెలంగాణ వెబ్‌సైట్ ద్వారా కూడా అవకాశం కల్పించారు.

**నియోజకవర్గ ఓటర్ల వివరాలు**

| వయస్సు | పురుషులు | స్త్రీలు | ఇతరులు | మొత్తం |
|---|---|---|---|---|
| 18-19 | 4,525 | 3,284 | 0 | 7,809 |
| 20-29 | 28,381 | 25,308 | 3 | 53,692 |
| 30-39 | 33,408 | 31,977 | 1 | 65,386 |
| 40-49 | 27,288 | 29,214 | 0 | 56,502 |
| 50-59 | 20,206 | 21,598 | 1 | 41,805 |
| 60-69 | 12,414 | 13,022 | 0 | 25,436 |
| 70-79 | 5,598 | 7,154 | 0 | 12,752 |
| 80-89 | 1,364 | 2,481 | 0 | 3,845 |
| 90-99 | 261 | 499 | 0 | 760 |
| 100-109 | 16 | 25 | 0 | 41 |
| మొత్తం | 1,33,461 | 1,34,562 | 05 | 2,68,028 |



పోలీస్ అధికారులతో మాట్లాడుతున్న ఎస్పీ గౌష్ ఆలం

# విధులకు సంసిద్ధులు కావాలి

- స్వేచ్ఛా వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాలి
- నిబంధనలను కఠినంగా అమలు చేయాలి
- ఎస్పీ గౌష్ ఆలం

ములుగు, అక్టోబర్12 (నమస్తేతెలంగాణ) : అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్నికల సంఘం నిబంధనలను కఠినంగా అమలు చేస్తూ స్వేచ్ఛా వాతావరణంలో ఎలక్షన్లు జరిపేందుకు పోలీస్ అధికారులు సంసిద్ధులు కావాలని ఎస్పీ గౌష్ ఆలం అన్నారు. గురువారం తన కార్యాలయంలో పోలీస్ అధికారులతో ఎన్నికల శిక్షణ సమావేశాన్ని ఎస్పీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలోని పోలీస్ సిబ్బందితో పాటు స్పెషల్ పార్టీ పోలీసులు ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు సహకరించాలన్నారు. డబ్బు, మద్యం, వంటి వాటిని తరలించకుండా చెక్‌పోస్టులను ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున రాజకీయ నాయకులకు సెల్యూట్ వంటివి చేయొద్దని సూచించారు. ఎన్నికల దృష్ట్యా మావోయిస్టులపై నిరంతరం నిఘా ఉంచాలన్నారు. సమావేశంలో ఏఎస్పీ సంకీర్త్, డీఎస్పీలు రవీందర్, సుభాష్‌బాబు, సీఐలు కిరణ్, దయాకర్, రంజిత్‌కుమార్, శంకర్, రాజు, కుమార్, ఎస్సైలు వెంకటేశ్వర్లు, చల్లా రాజు, మస్తాన్, కృష్ణప్రసాద్, రవికుమార్, తాజొద్దీన్ పాల్గొన్నారు.

### కానిస్టేబుళ్ల నుంచి అటెస్టేషన్ ఫారాల స్వీకరణ

ఇటీవల పోలీస్ శాఖలో కానిస్టేబుల్‌గా ఎంపికైన అభ్యర్థుల నుంచి ఎస్పీ అటెస్టేషన్ ఫారాలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు సేవలు అందించే వారిలో పారిశుధ్య, వైద్య, పోలీస్ సేవలు ఎంతో ఉన్నతమైనవని అన్నారు. సివిల్, ఏఆర్ విభాగంలో 68మంది ములుగు జిల్లా నుంచి ఎంపికయ్యారని తెలిపారు. ఉద్యోగం సాధించిన వారందరికీ ఎస్పీ శుభాకాంక్షలు తెలియజేశారు.

# భూపాలపల్లి డీఎంహెచ్‌వోగా మధుసూదన్ బాధ్యతల స్వీకరణ

జయశంకర్ భూపాలపల్లి, అక్టోబర్ 12(నమస్తే తెలంగాణ) : జయశంకర్ భూపాలపల్లి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిగా మధుసూదన్ గురువారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు. ఇన్‌చార్జి డీఎంహెచ్‌వోగా డాక్టర్ శ్రీరాం ఇంతకాలం కొనసాగగా ఆయన స్థానంలో వరంగల్‌లో ప్రోగ్రాం ఆఫీసర్‌గా పనిచేస్తున్న మధుసూదన్‌ను ప్రభుత్వం బదిలీ చేయగా గురువారం బాధ్యతలు స్వీకరించారు. ముందుగా మధుసూదన్ కలెక్టర్ భవేశ్ మిశ్రాను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించగా డిప్యూటీ డీఎంహెచ్‌వో కొమురయ్య, మాస్ మీడియా అధికారి శ్రీదేవితో పాటు కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది మధుసూదన్‌కు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.



డీఎంహెచ్‌వోకు పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలుపుతున్న సిబ్బంది

# పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

ములుగుటౌన్, అక్టోబర్12 : అక్టోబర్ 16 నుంచి 26వ తేదీ వరకు నిర్వహించనున్న ఓపెన్ టెన్త్, ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ వేణుగోపాల్ అన్నారు. గురువారం తన చాంబర్‌లో ఏర్పాటు చేసిన టాస్ పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలోని రెండు పరీక్ష కేంద్రాల్లో 237 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు చెప్పారు. చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్ డీఈవో పాణినికి పలు సూచనలు చేశారు. ప్రతిరోజూ ప్రశ్నాపత్రాల సీల్ ఓపెన్ చేయడం, వితరణ, జవాబు పత్రాలను సీల్ చేయడం వంటి ముఖ్యమైన పనులు సీసీ కెమెరాలో నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు.